## ఎక్స్‌పెర్‌మెంట్

తాగాడు, బాగుందన్నాడు.

కొద్దిగా గోల్డ్‌స్పాట్, కొద్దిగా థమ్సప్ కలిపి తాగమంది.

"అబ్బా, వగరుగా అదోలా ఉంది !" అన్నాడు.

మళ్ళీ గోల్డ్‌స్పాట్, థమ్సప్, లిమ్కా కలిపి తాగమంది.

"అబ్బా, ఛెండాలంగా ఉంది!" అన్నాడు.

మళ్ళీ గోల్డ్‌స్పాట్, థమ్సప్, లిమ్కా, స్మత్ కలిపి తాగమంది.

"ఛీఛీ... బాబోయ్.. వాక్...!" డోక్కోబోయాడు.

"చూశావా ! నాలుగు రకాలు కలుస్తేనే ఇంత ఛెండాలంగా ఉంది. మరి రోజుకి నాలాంటోళ్ళ దగ్గిరికి నలభైమంది వస్తుంటారు. ఇక మేమెలా ఉంటామో తెల్సుకో ! అంతేగాని, సాని దగ్గరికొచ్చి నీవు ఫ్రెష్‌వా, పాతాళగంగవా అనడిగితే ఎవత్తికూడా నిజం చెప్పదు. అలా నిజం చెబితే మాలాంటోళ్ళకి కూడు ఉండదు. తింటానికి తిండి లేక మేమిలాంటి నీచాతినీచమైన బ్రతుకు బ్రతుకుతున్నాం. అంతేగాని నీలాంటి వాళ్ళని రోగగ్రస్తుల్ని చెయ్యాలని కాదు. కాని మీలాంటోళ్ళు, నాలాంటోళ్ళ దగ్గిరికివచ్చి వెళ్ళిన తరువాత మీ అంతట మీరే జాగ్రత్తపడాలి" అంది అతి వినయంగా.

సుబ్బారావుకి చాలా సిగ్గనిపించింది. ఏం మాట్లాడాలో అర్థంకాక పదిహేను రూపాయలిచ్చి లేచి వెళ్ళిపోతుంటే ఆమె వెనక్కిపిలిచి అయిదురూపాయ లిచ్చేసింది.

"ఇవెందుకు ?" అనడిగాడు.

"మీరు నా దగ్గిరికొచ్చి ఏమి చెయ్యలేదు. ఇకపోతే నాలుగు కూల్‌డ్రింక్స్‌కి పది రూపాయలు మిగిలిన అయిదు రూపాయిలివి. తీసుకువెళ్ళండి. ఇలాంటి కొంపలకి ఎప్పుడూ వెళ్ళకండి. అంతగా కోరిక ఎక్కువైతే పెళ్ళి చేసుకోండి, వెళ్ళండి...బుర్రదించు"కుని సిగ్గుపడుతూ ఇంటిముఖం పట్టాడు పాపం, సుబ్బారావు. *



## 'చెయ్యి తిరగని రచయిత' మినీ కథ

శేఖర్ వర్ధమాన రచయిత. రచనా వ్యాసంగం ప్రారంభించి కొద్దికాలమైనా, పుంఖాను పుంఖాలుగా రచనలు చేశాడు. నవలికలు, కథలు, కవితలు, మినీకథలు ఒకటేమిటి ? అన్నీను. పైగా అతనిలో ప్రత్యేకత ఏమిటంటే, అతను రాసినవన్నీ అతనికి అమితంగా నచ్చేవే.

ఒక పత్రికనుండి తిరిగివచ్చిన కథ మరో పత్రికకు పంపేవాడు. మొదటిపేజీ మీద 'ఆర్' అని వ్రాస్తారు కాబట్టి దాన్ని తీసెయ్యడం, చివరి పేజీమీద పత్రికా కార్యాలయపు ముద్ర వేస్తారు కాబట్టి చివరి పేజీ చింపెయ్యడం, ఆ రెండు పేజీలు వ్రాసి మళ్ళీ మరో పత్రికకు "అవతల కోర్టులోనికి బంతి విసిరినట్లు" పంపడం జరుగుతూండేది. కాగితాలు రంగు మారకుండా, ఒకే రంగు కాగితాలు ఒక రీలు కొని జాగ్రత్త చేసుకునేవాడు.

రచనలు తిరిగి వచ్చినందుకు బాధపడేవాడుకాదు కాని, ఆ తిరిగిరావడం ఎవరైనా చూస్తే, నవ్వితే అతనికి ఆత్మహత్య చేసుకోవాలన్నంత టెన్షన్ వచ్చేది.

ఒక ప్రముఖ పత్రిక నవలల పోటీ పెడుతోందని తెలిసి, కుడిచేయి నొప్పి పుట్టేవరకూ ఒక వారంరోజుల్లో ఒక నవల వ్రాసి ఆ పత్రికకు పంపాడు.

ఒక నెల తరువాత ఆ పత్రికనుండి తిరిగి వచ్చింది నవల.

శేఖర్ ఆ పత్రిక వాళ్ళకు ఓ ఉత్తరం వ్రాశాడు.

"సంపాదకులకు

నమస్కారం-

నేను పంపిన 'మోడు బారిన జీవితం' నవల తిప్పి పంపించారు సంతోషం. కాని నేను వ్రాసిన ఆ నవలకు పదిహేనోపేజీ నుంచి కొన్ని పేజీలు పిన్‌చేశాను. కనీసం ఆ పిన్‌కూడా విప్పలేదు. మీ కార్యాలయంలో దీనిని బట్టి మీరు వర్ధమాన రచయితల రచనలు అస్సలు చదవడంలేదని ప్రస్ఫుటంగా తెలుస్తోంది. నేను వర్ధమాన రచయితలందరి తరఫున తీవ్ర నిరసన తెలియచేస్తున్నాను.

నాకు సమాధానం ఇస్తే సంతోషం-"

దీనికి పత్రికా కార్యాలయంనుండి కొన్ని రోజులకు జవాబు వచ్చింది.

"నమస్తే-

మా పత్రిక అంటే మీకు గల గౌరవాభిమానాలకు కృతజ్ఞతలు. మీ నవల పంపినందుకు చింతిస్తున్నాం. మా అభిరుచి మేరకు మీ నుండి రచనలు వస్తాయని ఆశిస్తున్నాము.

ఇకపోతే-

మీ నవల "మోడు బారిన జీవితం" గురించి మా సంపాదకవర్గంలో ఏ ఒక్కరూ మీ నవలను పిన్ చేసిన పేజీలకు అయినా కనీసం చదవడానికి విఫలయత్నం చేశారని వ్రాయడానికి చింతిస్తున్నాము.

కృషి చేయండి బాగా. -ఎడిటర్

శేఖర్‌కి ఆ ఉత్తరం చదివాక ఒంట్లో 'రక్తమంతా ముఖంలోకి చిమ్మినట్లు ముఖం ఎర్రగా అయిపోయింది. *

## వడ్డేపల్లి పదాలు

ఏ చట్టాలకు వెరువక
'లా' కసలే పట్టుపడక
లక్షణంగా చేసే
లాఠీలకు గురిచేసే
'లాకప్'ల మరణాలు,
'ఖాకీ'ల దారుణాలు!

*

మొదటి నుండియూ లొంగక
మూర్ఖ లక్ష్యమును వీడక
'ఖాకీ' సిబ్బందికే
కలవరమ్ము కల్పించే
ఉగ్రవాద దారుణాలు,
మతోన్మాద కారణాలు!

